

# సూర్య

www.suryaa.com

**ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా**

గురువారం,18 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# ఏలూరులో 'మెడికీయం'!







- మెడికల్ కళాశాలలపై రచ్చ రచ్చ
- సవాళ్లు ప్రతి సవాళ్లు ?
- కళాశాలల క్రెడిట్ మాదే : వైసీపీ
- సగం సగం పనులు చూస్తారా ? ఎమ్మెల్యే బడేటి సవాల్

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** రాష్ట్రంలో మెడికల్ కళాశాల నిర్మాణంలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం, ప్రతిగా వైసీపీ తీవ్రంగా విమర్శలు గుప్పించడం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా వేడి పుట్టించింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ జిల్లాలవారీగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వైద్య విద్య అందుబాటులోకి తేవడం తద్వారా జిల్లాల పరిధిలో మరింత అభివృద్ధి చేయటంలో భాగంగానే ఈనిర్ణయం తీసుకున్నారు. అనుకున్నట్టుగా ఏలూరు, పాలకొల్లులో రెండు మెడికల్ కళాశాలకు అనుమతి ఇచ్చారు. గత ఎన్నికల ముందే ఈకళాశాలల్లో అడ్మిషన్లు లక్ష్యంగా పెట్టుకొన్నారు. ఏలూరులో మెడికల్ కలశాలకు తొలుత శనివారపు పేట పరిధిలో కొంత భూమిని కూడా ప్రతి పాదించారు. ఆ తరువాత ఈ ప్రతి పాదన కాస్తా వీగిపోయింది. అప్పట్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోనే కళాశాల నిర్మాణంకు అనుమితిచ్చారు. సుమారు 525 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించాలని తలపెట్టారు. వైసీపీ హయాంలో దాదాపు 126 కోట్లు ఖర్చు పెట్టారు. ఏలూరు నడిబొడ్డున హాస్టల్ భవనాలు నిర్మాణం దాదాపు పూర్తి చేసారు. రెండేళ్ల క్రితమే అడ్మిషన్‌లు ఆరంభం అయ్యాయి. డిఎంఅండ్ హెచ్‌ఓ కార్యాలయం ప్రాంగణంలో తాత్కాలికంగా నిర్మించిన భవనంలో తరగతులు ప్రారంభం అయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దాదాపు 86 కోట్లువెచ్చించి నిర్మాణాలు కొనసాగించారు. వాస్తవానికి ఏలూరులో మెడికల్ కళాశాల ఏర్పాటుకు 2014-19 మధ్య కూడా ప్రయత్నం జరిగింది. అయితే ఈ మధ్య మాజీ ముఖ్య మంత్రి జగన్ హయాంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పడకేశాయని, కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేసింది. దీనికి సమాంతరంగా ఇకముందు మెడికల్ కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేట్, భాగస్వామ్యం

- తరువాయి 2లో..

# రూ,2.54 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**శంఖుస్థాపనలు చేసిన మంత్రి కొలుసు పార్థసారథి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలోరూ,2.54.కోట్లతో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేసిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి. నాబార్డు, నరేగా నిధులతో నిర్మించే ఈ రోడ్డు మర్రిబందం, ఎమ్,ఎన్,పాలెం, పల్లెర్లమూడి గ్రామాలను అనుసంధానం చేస్తూ సుమారు 2కిలోమీటర్లు సి,సి,బి,టి, రోడ్డును నిర్మిస్తున్నారు. శంకుస్థాపన చేసిన మంత్రివర్యులు అనంతరం మాట్లాడుతూ రహదారుల నిర్మాణం ప్రగతికి అభివృద్ధికి మెట్లు అన్నారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రం, అటు దేశంలో అన్ని ప్రాంతాలు అనుసంధానం అయ్యి అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో జెడ్పి పరిధిలోరూ. 3. 55కోట్లతో రహదారులు,డ్రైన్ల

- తరువాయి 2లో..

# ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**రక్తదానం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ**





**ఆకివీడు,మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, బీజేపీ ఆకివీడు పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో స్థానిక ధరణి స్కూల్‌లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైస్వయంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ ధృవీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం కేక్‌ను పార్టీ నాయకుల సమక్షంలో ఆయన కట్ చేసి వేడుకల్లో పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని సాధించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మోడీ నాయకత్వం వల్ల దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మండల అధ్యక్షురాలు ఎంవిఎస్ నాగరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కలిదిండి వినోద్ కుమార్, తోట గంగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.





# రాష్టంలో పేదలకు డిసెంబర్ నుండి దశల వారీగా టిడ్కో ఇళ్లు

- రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ
- ఏలూరులో టిడ్కో ఇళ్ల సముదాయాలు పరిశీలన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదలకు జూన్ నాటికి పూర్తిస్థాయిలో టిడ్కో ఇళ్ళు అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. స్థానిక పోణంగిలోని టిడ్కో గృహాల సముదాయాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వివిధ ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి మంత్రినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు దశల వారీగా డిసెంబర్ నుండి జూన్ నాటికి టిడ్కో ఇళ్లను అందిస్తామన్నారు. రాష్ట్రంలో 160 ప్రదేశాలలో టిడ్కో గృహాల సముదాయాలను నిర్మిస్తున్నామని, వాటిలో 80 ప్రాంతాలలో పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. మిగిలిన ప్రదేశాలలో కూడా పనులు పూర్తిచేసి లబ్దిదారులకు అందిస్తామన్నారు. 430,365 చదరపు అడుగుల విస్తీర్ణం గల టిడ్కో గృహాలను డిసెంబర్ నాటికి పూర్తిచేసి అందిస్తామని,2026 మార్చి,జూన్ నాటికి మిగిలిన ఇళ్లను పూర్తిచేసి లబ్దిదారులకు అందిస్తామన్నారు.

- తరువాయి 2లో..

# శ్రీ గంధం స్మగ్లింగ్ చేసే ఆదివాసి గ్యాంగ్ అరెస్ట్

**-రూ.5.50 లక్షల సొత్తు స్వాధీనం**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కే ప్రతాప్‌శివకిషోర్ ఆదేశాలపై జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం సిఐ ఎంవి సుభాష్ పర్యవేక్షణలోతడికలపూడిఎస్సై పి.చెన్నారావు, జంగారెడ్డిగూడెం ఎస్సై ఎస్‌కే జబీర్‌లు బుధవారం మధ్యప్రదేశ్‌కు చెందిన నలుగురు ఆదివాసి గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. కేసు వివరాలను డీఎస్పీ రవిచంద్ర స్థానిక సీఐ కార్యాలయంలో మీడియాకు వివరించారు. కామవరపుకోట మండలంరత్నగిరి గ్రామానికి చెందిన రైతు తమ్మినేని సూర్యచంద్రవం ప్రసాద్ తన పామాయిల్

- తరువాయి 2లో..

# గొప్ప విజన్ కలిగిన ప్రధాని నరేంద్ర మోడీ : ఎమ్మెల్యే డా.కామినేని





**కైకలూరు,మేజర్ న్యూస్** : భారత దేశ గౌరవ ప్రతీక దేశ ప్రతిష్ఠతను ప్రపంచానికి చాటి చెప్పిన ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 75వ పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ట్రావెలర్స్ బంగ్లా నందు వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే సేవా పక్షోత్సవలలో భాగంగా స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిభిరన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గొప్ప విజన్ ఉన్న నాయకుడు రాజ నీతిగ్నుడు మన ప్రధాని నరేంద్ర మోడీ అలాంటి నాయకుడు ఈ తరం వారికీ ఆదర్శం తెగువ తెగింపు కలిగిన వ్యక్తి ఇటీవల పెహల్గాం దాడిలో చూపిన చొరవ ప్రతి దాడి చేసిన ఆలోచన విధానం నాయకుడు అంటే ఎలా ఉండాలో మోడీ ని చూసి నేర్చుకోవాలి అని అన్నారు. అనంతరం మండవల్లి మండలం లింగాల గ్రామంలో సచివాలయం నందు బిజెపి మండల అధ్యక్షులు గ్రామ సర్పంచ్ బోయిడి సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

## మోదీ చిత్ర పటానికి బిజెపి శ్రేణుల పాలాభిషేకం

### బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు



**నూజివీడు, మేజర్న్యూస్**: భారత ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలను బుధవారం నూజివీడు పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా స్థానిక చిన్నగాంధీ బొమ్మ సెంటర్ లో ఏర్పాటు చేసిన అయన చిత్ర పటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.కేక్ కట్ చేసి స్థానికులకు పంచి పెట్టారు.అవినీతి రహిత అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తూ ప్రపంచ మేటి నాయకునిగా ప్రధాని మోదీ ప్రసిద్ధి చెందటం బిజెపి కార్యకర్తలకు గర్వకారణమని ఈ సందర్భంగా మల్లెపూడి నాగరాణి కొనియాడారు.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వంకు ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. నిండు నూరేళ్లు భరతమాత సేవలో మోదీ కొనసాగాలని నాయకులు తమ శుభాకాంక్షలు అందచేశారు.

**బాలికల పాఠశాలలో స్వచ్ఛ భారత్**

బాలికొన్నత పాఠశాలలో బిజెపి శ్రేణులు ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణను కార్యకర్తలు, నాయకులు శుభ్రపరిచారు.అట్టహసంగా జరిగిన ఈ కార్యక్రమాలలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బోను అప్పారావు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు భావరాజు పుల్లారావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు, కార్యక్రమ కన్వీనర్ దోసపాటి మల్లిఖార్జున జగదీష్, కో - కన్వీనర్లు దద్దనాల రవికిషోర్, చాత్రాతి సూర్య ప్రకాష్ కుమార్, పార్టీ నాయకులు అంబటి మల్లేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్,రెడ్డి మురళీమోహనరావు,%ఝుఎప్త్ర% బాలు,లాలయ్య, అచ్యుతరామయ్య, షేక్ రఫీ, షేక్ అజీజ్,అబ్బదాసరి నాగరాజు పెద్దసంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిశక్తి పీఠంలో దేవిశరన్నవరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ.



**బుట్టాయిగూడెం**: మేజర్ న్యూస్: స్థానిక త్రిశక్తి పీఠంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలకు అంకురార్పణగా విఘ్నేశ్వర పూజ, రాట ఉత్సవం బుధవారం నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం దసరా మహోత్సవాల కార్యక్రమ నిర్వహణకు ప్రారంభ సూచకంగా భక్తులచే శ్రీ విఘ్నేశ్వర పూజ, అనంతరము పందిరి రాట మహోత్సవం జరిపించారు. ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరాటం రాజగోపాల్, జనగం భాస్కరరావు, బేతా సతీష్, నూకల కాంతినాథ్, పండు, తేజ, కరాటం గీత, బేతా పద్మ, నూకల పద్మజ్యోతి, ఉడతా సత్యవతి, సర్ప వేణి, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## సహకార రంగం అభివృద్ధికి పనిచేసిన వారిని ఆదర్శంగా తీసుకోవాలి విప్ నాయకర్, కొత్తపల్లి





**నరసాపురం, మేజర్ న్యూస్** : సహకారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసిన వారిని నేటి తరం వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు లు అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మణేశ్వరం ప్రాథమిక సహకార పరపతి సంఘం ( సొసైటీ) అధ్యక్షునిగా చాగంటి పార్థసారథి, సభ్యులుగా దొంగ రామలక్ష్మి, గుండు బోయిన సత్యనారాయణ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో జరిగిన సభలో నాయకర్, సుబ్బారాయుడు లు మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సేవలందించడంలో సహకార రంగపురోభివృద్ధికి జవాది లక్ష్మయ్య నాయుడు, వట్టి పార్థసారథి, కోనపురెడ్డి చినబాబు వంటి నేతలు కృషి చేశారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని లక్ష్మణే శ్వరం సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ తదితరులు. పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ సొసైటీల కార్యదర్శులు, సిబ్బందిలతో పాటు జిల్లా సహకార శాఖ అధికారి ( డిసిఒ) సంకు మురళీకృష్ణ, డిప్యూటీ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ ( డిఆర్) ఆర్మిలి శ్రీనివాస్, ఆర్డీవో దాసిరాజు, తాసిల్దార్ ఐవి వి సత్యనారాయణ, డిటి మహేష్ , ఆర్ ఐ లక్ష్మీనారాయణ, లక్ష్మణేశ్వరం సొసైటీ కార్యదర్శి ముదునూరి రాజు, దాసరి శ్రీనివాస్,పులపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొని పార్థసారధిని అభినందించారు.

## ఏలూరులో 'మెడికీయం'!

మొదటిపేజి తరువాయి

(పి.పి.పి) పద్ధతిలో నిర్మించాలని కీలక నిర్ణయం తీసుకొన్నారు.

**– దగ్గులూరులో ఏం జరిగింది ?** –పశ్చిమ గోదావరి జిల్లా పరిధి లో కూడా జగన్ ప్రభుత్వం లోనే వైద్య కళాశాల మంజూరు అయింది. పాలకొల్లు నియోజకవర్గంలో భాగమైన దగ్గులూరు లో నిర్మించాలని ప్రతిపాదించారు.దాదాపు 63 ఎకరాలు విస్తీర్ణం లో సుమారు 435 కోట్లు విడుదల చేస్తున్నట్టు అప్పట్లో ప్రకటించారు. అయితే దాదాపు అయిదేళ్లు గా ఇక్కడ ఎలాంటి నిర్మాణ పనులు సాగలేదు.

– రాజకీయ కస్సు బుస్సు –ఇప్పుడు కూటమి ఒకవైపు, వైసీపీ మరో వైపు మోహరించి మరీ మెడికల్ కళాశాల లు తమ క్రెడిట్ అంటే.. కాదు కాదు మాదే నంటూ కయ్యానికి దిగుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్ళ కు దిగారు. మెడికల్ కళాశాల జగన్ చొరవ తోనే సాధ్యపడిందని వైసీపీ మాజీ ఏమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి,ఏలూరు ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ ఆసుపత్రి ప్రాంగణంలో మెడికల్ కళాశాల నిర్మాణం ప్రాంతంలో కేక్ కట్ చేశారు. దీనితో అడ్డదిడ్డంగా వదిలేశారాంటూ ఎమ్మెల్యే బడేటి చంటి కాలేజీని సందర్శించి,జరుగుతున్న పనులు చూసీ మరీ విమర్శలు గుప్పించారు. బహిరంగ చర్చకు సవాల్ విసిరారు.ఈ విధంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో మెడికల్ కాలేజీల వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది.

## రూ,2.54 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు

మొదటిపేజి తరువాయి

నిర్మాణాలు చేపట్టా మన్నారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.30 కోట్లతో గుంతలు పూడ్చేందుకు ఖర్చుచేశామన్నారు. పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణానికి రూ.5కోట్లు కేటాయించామన్నారు. సంక్షేమంలో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దమొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. నూజివీడు నియోజ వర్గంలో ఏడాది కాలంలో రూ.170కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల ఆకలి తీర్చిన ఘతన కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వం పై నమ్మకంతో ప్రపంచ దిగ్గజ సంస్థలు మన రాష్ట్రంలో ఇప్పటికే రూ 10 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాయని తద్వారా యువతకు సుమారు 5 లక్షల ఉద్యోగ కల్పన జరుగుతుంద`న్నారు. కార్యక్రమంలో, నాని, సతీష్, రమేష్,సాయి ,చందు, కిషోర్, పలువురు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## రాష్టంలో పేదలకు డిసెంబర్ నుండి దశల వారీగా టిడ్కో ఇళ్లు

మొదటిపేజి తరువాయి

టిడ్కో కాలనీలో రోడ్లు, డ్రైనేజి, విద్యుత్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి వెంట ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్,డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి,ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, స్థానిక కార్పొరేటర్,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## శ్రీ గంధం స్మగ్లింగ్ చేసే ఆదివాసి గ్యాంగ్ అరెస్ట్

మొదటిపేజి తరువాయి

తోటలో పెంచుకున్న శ్రీ గంధం చెట్లను నరికి గుర్తుతెలియని వ్యక్తులు తనను చంపుతామని బెదిరించి బంగారు చైను దొంగలించారని ఈనెల 13న పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈకేసులో ఆదివాసి రాజా ,ఆదివాసి ఇలాజ్ కుమార్, ఆదివాసి జెండు,ఆదివాసి పెన కుమారులను ఈరోజు అరెస్టు చేసి వారి వద్ద నుండి శ్రీ గంధం చెట్లు దుంగాలు 30,2 మోటార్ సైకిల్ లను,రంపంకత్తులు 3,ఒక గొడ్డలి బంగారం 2 కాసులు వెయ్యి రూపాయలు నగదు మొత్తం విలువ 5లక్షల 50వేలు అని తెలిపారు. ఈ నలుగురు ముద్దాయిలు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారని వీరంతా గత నాలుగు సంవత్సరాలుగా ఏలూరు జిల్లా చింతలపూడి, కామవరపుకోట, టి.నరసాపురం, ధర్మాజీ గూడెం, పెదవేగి,ముసునూరు మండలాల్లో సుమారు 12 కేసుల్లో శ్రీ గంధం చెట్లు నరికి స్మగ్లింగ్ చేసుకునేవారని తెలిపారు. తమ్మినేని సూర్యచంద్ర వరప్రసాద్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు.ఈ కేసులో ప్రతిభ కనపరిచిన పోలీసులను, సిబ్బందికి రివార్డు ఇవ్వడం జరిగిందని డీఎస్పీ రవిచంద్ర తెలిపారు.

# ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్‌కు త్రాగునీరు,మరుగు దొడ్లు సౌకర్యం





గణపవరం,మేజర్ న్యూస్ : స్థానిక గణపవరం మండలం భువనపల్లి గ్రామంలో ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో త్రాగు నీరు,మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఆర్‌సిఎం పీఠాధిపతి బిషప్ జయరావు పొలిమెర సహకారంతో సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ,జ్యుడిషియల్ వికార్, చాన్సర్ డైసిస్ ఆఫ్ రెవరెండ్ ఫాదర్ టి.ఇమ్మానుయేల్ చొరవతో ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మెరుగైన త్రాగు నీరు వసతులు లేక లేక అవస్థ పడుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు, యాజమాన్యం స్థానిక ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చివరకు ఫలితం లేకపోవడంతో ఏలూరు మేత్రాణులు ఆశీర్వాదంతో పాఠశాలలోని వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన సదస్సులు నిర్వహిస్తూ పాఠశాల యాజమాన్యంతో సంప్రదింపులు చేస్తూ దాతలను సంప్రదించి గ్రామ వికాస్ పీస్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో సోషల్ సర్వీస్ సెంటర్ ముందుకు వచ్చి విద్యార్థిని విద్యార్థులకు మంచి త్రాగునీరును , మెరుగైన మరుగుదొడ్లను నిర్మించారు.బుధవారం ప్రారంభించారు.స్కూల్ డెప్యూటీ మేనేజర్ టి. ఇమ్మానుయేల్‌ని ,ఓబి దాతలను జిపిఎఫ్ సంస్థకి స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథులు నిరూపం మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని మంచి త్రాగునీరు త్రాగడం వల్ల ఎంతో ఆరోగ్యమని తెలియజేశారు, అదేవిధంగా జిపిఎఫ్ సంస్థ డైరెక్టర్ పాల్ రాజు మాట్లాడుతూ వాష్ ప్రాజెక్ట్ ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రెవరెండ్ ఫాదర్ టీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురవుతున్నటు వంటి ఈ సమస్యను పరిష్కరించడానికి ఎంతో మంది సహకరించడానికి ముందుకు వచ్చారని ఇంత గొప్ప కార్యక్రమానికి తలపెట్టినటువంటి బిషప్ తండ్రి జయ రావు పొలిమేరని, స్కూల్ యాజమాన్యాన్ని, ఓబీ దాతలను, జిపిఎఫ్ సంస్థ వారిని, కాంట్రాక్టర్లను, మేస్త్రీలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియ జేశారు.బి.ఫ్రాన్సిస్ ఫాదర్ ప్రార్థన ప్రారంభించి రెవ.ఫా.ఇమ్మానియేల్ నిరుపం కలిసి శిలాఫలకాని ఆవిష్కరించి తదుపరి గర్ల్స్ టాయిలెట్స్ ని ఓపెన్ చేయడం జరిగింది.

తదానంతరం ఓబీ ప్రతినిధులు మెర్సీ,అంజలినా బాయ్స్ టాయిలెట్స్‌ను ప్రారంభించారు. ఆర్వో ప్లాంట్ మంచి త్రాగునీరు సదుపాయాన్ని రెవ. ఫా.ఇమ్మానుయేల్, రెవ. సిస్టర్ ఎలిజిబెత్ రెవరెండ్ సిస్టర్ ఆరోగ్యమాల్, నిరుపం కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి డాక్టర్ పాల్ రాజ్, రెవ. ఫాదర్ బి.ఫ్రాన్సిస్ కలిసిప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో భువనపల్లి ఫాదర్ బి.ఫ్రాన్సిస్ ,స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ సిస్టర్ ఆరోగ్యమాల్,జిజో, నవీన్, రెవరెండ్ సిస్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసపురంలో అంగన్వాడీ భవనం ప్రారంభం





– అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే రోషన్,జడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపు రంలోని బాబ్జీ నగర్‌లో బుధవారం జడ్పీ నిధులు రూ. 8 లక్షలతో నూతన ంగా నిర్మించిన అంగన్వాడి భవనంను శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ. 5లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు కూడా వారు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ శ్రీనివాస పురం ప్రజలు ఎప్పటి నుంచో అంగన్వాడి భవనం, సిసి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జడ్పీ నిధులతో చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ నిధులు సమకూర్చడంతో భవనమును నిర్మించ గలిగామని, రోడ్లను వేయించ గలిగామని అందుకు ప్రజలందరికీ తరపున చైర్ పర్సన్ పద్మశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తహసి ల్దార్ స్లీవా జోజి,ఎంపీడీవో కెఆర్ఎస్ కృష్ణ ప్రసాద్, మండల టిడిపి ప్రెసిడె ంట్ సాయిల సత్యనారాయణ,సర్పంచ్ యడవల్లి రాధిక,దాసరి శేషు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: బిజెపి పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ ఆధ్వర్యంలోఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించి, గాంధీ బొమ్మల సెంటర్ నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పట్టణంలో పలు శక్తి కేంద్రాలలో కార్యకర్తలు స్థానిక దేవాలాయాలు బ్రాడిపేట సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం,శఉబేశ్వరా స్వామి,దేశాలమ్మ, కుబేరస్వామి,ముఖాదరమ్మ దేవాలయాలలో పూజలు నిర్వహించారు ప్రపంచ దేశాలు మెచ్చిన గొప్ప మహనీయుడు భారతదేశ చరిత్రను ప్రపంచ పటంలో కీర్తిని పెంపొందించే దిశగా నడిపించిన దేశాధినేత అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జిల్లా ఇన్ ఛార్జ్ ఉన్నమట్ల కబర్ధి,పూర్వ అధ్యక్షులు జక్కంపూడి కుమార్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అల్లూరి పద్మావర్మ,యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గవర పవన్,పట్టణ ప్రధాన కార్యదర్శులు చెరుకూరి శ్రీనివాసరావు, మల్లవోలు సురేష్,పులఖండం కీర్తిచంద్,బోడా కనకరాజు,బైలా శ్రీధర్,కోరాడ సూరిబాబు,బొక్కా నరసింహ మూర్తి,బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి,పవన్, నాగలక్ష్మి, మల్లంపల్లి జగదీష్,గాదె సుబ్బారావు, ఆలయ ఇవో ముచ్చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్,జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి బిజెపి సీనియర్ నాయకులు కొప్పాక శ్రీనివాస రావుకు అందించారు. అనంతరం అందరూ కలిసి మిఠాయిలు పంచుకొని,ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్నిని అభినందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : దేశంలోనే సహకార సంఘం నిర్వాహణలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ స్థానంలో నిలిచిన సందర్భ ంగా అవార్డు అందుకున్న రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజ నేయులును ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ బుధవారం ఆయన స్వగృహంలో కలిసి పూల బుకేతో అభినందించారు. ఇటీవల సిమ్లాలో జరిగిన జాతీయ సదస్సులో పాల్గొని అవార్డును గన్ని వీరాంజనేయులు అందుకున్నారు.ఈ సందర్భంగా వారిరువురి మధ్య పార్టీ,పాలనపరమైన పలు అంశాలపై చర్చ సాగింది.

## శక్తి వంతమైన భారతదేశ నిర్మాణమే మోడీ లక్ష్యం : ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : శక్తివంతమైన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీనివాస్ అన్నారు. ప్రధాని మోడీ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారంజనసేన కార్యాలయంలో కేక్ కట్ చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో తిరుగులేని శక్తిగా భారత్ ను రూపొందించడమే లక్ష్యంగా మోడీ అనేక బృహత్తర కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, రైల్వేలు అపూర్వరీతిలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మోడీ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకుండా నిజాయితీగా పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, గుండుమోగుల సురేష్, అడ్డగర్ల సూరి,కామిశెట్టి శ్రీనివాస్, నీలపాల దినేష్, యంత్రపాటి రాజు,దంగేటి సత్యనారాయణ, యర్రంశెట్టి శ్రీను, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, నరిసే సోమేశ్వర రావు, రామగాని సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సముద్ర కాలుష్య నివారణపై అవగాహన సదస్సు



మొగల్తూరు,మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని పేరుపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజనలో భాగంగా "లోతు సముద్రపు మత్స్య వనరులు – సముద్ర కాలుష్యం నివారణ" పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా, పి యం యం యస్ వై లో భాగంగా మొదటి విడత నిధులుగా రూ. 38 లక్షల విలువ గల చెక్కులను 15 మత్స్యకార సహకార సంఘాలకు అందజేశారు. ఈ నిధులు ప్రత్యేకంగా లోతు సముద్రపు వేటను ప్రోత్సహించుటకు, మత్స్యకారులకు ఫిషింగ్ వెస్సెల్స్ (బోట్లు), అవసరమైన పరికరాల కొనుగోలుకు కేటాయించబడ్డాయని నాయకర్ తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం, జీవన ప్రమాణాల మెరుగుదల, సముద్ర సంపద సంరక్షణలో మత్స్యకారుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మైలా వసంత రావు , రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, వాతాడి కనకరాజు, కొల్లాటి గోపి కృష్ణ, వాతాడి ఉమ , వనమాల శ్రీను, పేరుపాలెం నార్త్ సర్పంచ్ పేరుపాలెం వెంకన్న, జిల్లా ఫిషరీస్ అధికారి, ఆప్కాఫ్ అధికారులు, కనిష్ఠ మత్స్య శాస్త్రవేత్త మెకానికల్ మెరైన్ ఇంజినీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొర్రా చలమయ్య పుట్టినరోజు వేడుకలు



ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : కేడీసీసీ మాజీ డైరెక్టర్ , టిడిపి నాయకులు , ఏ లిటిల్ ఫ్లవర్ ది లీడర్ విద్యాసంస్థల అధినేత బొర్రా చలమయ్య పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా శ్రీహరిపురం,వడాలి, ముదినేపల్లి , పెనుమల్లి గ్రామాలలో ఆయన అభిమా నులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శొంఠి నాగరాజు , పరసా ఏడుకొండలు , మరీదు నాగరాజు, బత్తుల గోపి ,మారగాని చిరంజీవి,అనగాని జగన్ , జోగి రామకృష్ణ పాల్గొన్నారు.

## దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ప్రధాని మోడీ



బుట్టాయిగూడెం, మేజర్‌న్యూస్: ప్రపంచ వేదికపై భారత్‌ను బలమైన దేశంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిలబెడుతున్నారని ప్రభుత్వ గురుకుల పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ) ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు. మండలంలోని ఇప్పలపాడు గ్రామంలోమేరయువ భారత్ ఏలూరు వారి సహకారంతో మమతా సర్వీస్ ఆధ్వర్యంలో వికాస్ దివాస్ అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా ఇంటర్నెట్ స్వచ్ఛభారత్, సుకన్య సమృద్ధి యోజన వంటి మంచి పథకాలను ప్రవేశపెట్టారని ఆయన తెలియజేశారు. సింధూర ఆపరేషన్ ద్వారా మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసేలా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీది అని అన్నారు.

మమత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు కాకర్ల రాణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రధానమంత్రి మంచి పథకానికి నాందిపలికారని తెలిపారు. మంచి సంకల్పం క్రమశిక్షణ కలిగి ఉంటే అభివృద్ధి సాధించ వచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం బాలికలతో భరతనాట్యం బాలురుతో ప్రసంగం చేయించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:మండలంలోని మల్లవరం లంక, నరసాపురం గ్రామాలలో పొలంపిస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లవరం గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సుజాత అధ్యక్షతన సహాయ వ్యవసాయ సంచాలకులు, పీవీవి ఎన్ ఎస్ పి ప్రసాద్ ఎరువుల యాజమాన్యం నానో యూరియా నానో డిఏపి యొక్క ఆవశ్యకత వివరించారు. మండల వ్యవసాయ అధికారి అడబాల జ్యోషిల మాట్లాడుతూ సెప్టెంబర్ 18 అనగా గురువారం ప్రతి గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా పంపిణీ చేయబడుతున్న బ్రోమో డైలిన్ 0.25 సి జి మందును గ్రామపంచాయతీ వారి సహకారంతో నూకలు,నూనె కల్పించిన విషపు ఎరను మండలంలోని అందరి రైతులకు పంపిణీ చేయబడుతుంది కావున రైతులందరూ రేపు ఉదయం మీ యొక్క గ్రామ పంచాయతీ నందు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. మండల ప్రజా ప్రతినిధులను పార్టీ పెద్దలను రైతులను కౌలు రైతులను పాల్గొనవ లసిందిగా వ్యవసాయ శాఖ ద్వారా అధికారులు విజ్ఞాపించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి నాగేశ్వరరావు, ఏలూరు వీరబాబు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీని ప్రథమ పదంలో నడిపిస్తా : చైర్ పర్సన్ కృష్ణమూర్తి



కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ : రైతు దేశానికే వెన్నుముక , రైతే రాజు నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్‌లు రైతులకు పారదర్శకంగాను , సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని సొసైటీల ద్వారా రైతులకు అందవలసిన రుణాలు సకాలంలో అందజేయాలని కూటమి ప్రభుత్వం రైతుకు చేదోడుగా అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందజేస్తున్నది అని జనసేన మండల అధ్యక్షుడు తోట రవి అన్నారు . సరిపల్లి వ్యవసాయ సహకార పరపతి సంఘానికి ఎన్నికైన ఎంద్రపాటి కృష్ణమూర్తికు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసే ప్రథమ పదంలో నిలబెడతానని అన్నారు. నాకు ఈ పదవి చేపట్టుటకు కృషిచేసిన పోలవరం నియోజకవర్గ. శాసనసభ్యులు చిర్రి బాలరాజు కు,జనసేన మండల అధ్యక్షుడు తోట రవికి,గ్రామ పంచాయితీ సర్పంచ్ తాడేపల్లి గోపికి,పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, కానుమూరి సీతారామరాజు,కంకిపాడు బాబురావు, వెంకట స్వామి, సింహాద్రి రాజు, సొసైటీ కార్యదర్శి అడపా నాగేశ్వరరావు,, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్ది హనుమాన్‌కు విశేష పూజలు



జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్: మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన రోజు మంగళవారం కావడంతో విశేష పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి, స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ ముఖ మండపం చుట్టూ భక్తులు 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ స్వామి వారి ఆలయం హనుమన్నామ స్మరణతో మార్మోగింది. దేవస్థానంకు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ. 1,67,297లు సమకూరిందని ఆలయ కార్య నిర్వహణ అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

## పక్షవాత రోగి సూరిబాబుకు వైసీపీ ఆర్థిక సహాయం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక రాజీవ్ నగర్‌లో పక్షవాతంతో బాధపడుతున్న మద్రిపూడి సూరిబాబును బుధవారం వైయస్సార్సీపి పార్టీ యువ నాయకుడు జెట్టి ఆదిత్య రూ.17 వేలను అందించారు. మానవత అయినాల రమణ మూర్తి 7 వేలు, మానుకొండ అశోక్ కుమార్ 5 వేలు,గంజి దండు రూ.5 వేలు ఆర్థిక సహాయం చేసిన వారిలో ఉన్నారు. జెట్టి ఆదిత్య సూరి బాబు పెన్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ అయినాల రమణమూర్తి, 29వ వార్డు ఇంచార్జి అన్నపు ఆది నారాయణ,కేమిశెట్టి మల్లిబాబు, మైరెడ్డి జగదీష్, దాసరాజు,స్వాతి, మానుకొండ అశోక్ కుమార్,నాగు, బాలాజీ నగర్,రాజీవ్ నగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో పభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : నరసాపురం సబ్ కలెక్టర్ దాసి రాజుకి వినతి పత్రం అందజేసిన బీసీ నేత రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్. వంద సంవత్సరాల క్రితం మున్సిపాలిటీగా ఏర్పడిన పాలకొల్లు పట్టణ ప్రాంతంలో ఇంజినీరింగ్ విద్యా కోసం రోజు సుమారు 20 నుండి 25కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## కోలాహలంగా వనంపల్లిలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : కోలాహల ంగా వనంపల్లి గ్రామం లో శ్రీ సంజీవని ఆంజ నేయ స్వామి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అయ్యప్పస్వాముల ఇరుముడి కట్టే కార్యక్రమం జరిగింది, కర్రి భాస్కర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో సత్తి సనత్ కుమార్ రెడ్డి స్వామి, నలుగురు కన్నే స్వాములు సత్తి సౌర్య ప్రభాత్ రెడ్డి, సత్తి జైత్ర వెంకటరెడ్డి, మల్లిడి కార్తీక్ రెడ్డి, మల్లిడి కోదండరామారెడ్డి మాల ధరించి ఇరుముడి కట్టించుకున్నారు, వెలగలేరు శివాలయం అర్చకులు యవన్ కుమార్, సత్తి వెంకట రెడ్డి, సత్తి విష్ణు కుమార్ రెడ్డి, సత్తి హర్షిత రెడ్డి, మార్టేరు గురు స్వాములు మల్లిడి రామకృష్ణారెడ్డి, తమనంపూడి విజయ్ రెడ్డి వనంపల్లి గురుస్వామి బొక్క రామకృష్ణ (బోసు) , భవానీలు ,భక్తులు పాల్గొన్నారు.

# 2 నాటికి డంపింగ్ యార్డులలో చెత్త లేకుండా తొలగిస్తాం

**– ఏలూరులో డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి నారాయణ**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ బుధవారం ఏలూరులో పర్యటించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ముందుగా పోణంగిలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఘన వ్యర్థాల నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని,అక్టోబర్ 2వ తేదీ నాటికి డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిస్థాయిలో నిర్వహణ చేసి తొలగించాలన్నారు. రోజుకి 35 వేల టన్నుల నుండి 50 వేల టన్నుల వరకు చెత్తను తొలగించాలని ప్రణాళికలతో ముందుకు వెళ్ళమని,తమ ప్రభుత్వం ఇంతవరకు 83 లక్షల టన్నుల చెత్తను తొలగించిందని,అక్టోబర్, 2వ తేదీ నాటికి మిగిలిన 2 లక్షల టన్నుల చెత్తను నిర్వహణ చేసి తొలగించడం జరుగుతుందన్నారు. ఏలూరు నగరంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 85 వేల టన్నుల చెత్త నిల్వలు ఉన్నాయని, ఇంతవరకు 36 వేల టన్నుల చెత్తను నిర్వహణ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోజుకు 900 టన్నుల చెత్తను నిర్వహణ చేసి తొలగిస్తున్నారని, దానిని 1200 టన్నులకు పెంచాలని కాంట్రాక్టర్ కు సూచించడం జరిగిందన్నారు. అక్టోబర్, 2వ తేదీ నాటికి ఏలూరు డంపింగ్ యార్డులో చెత్త నిల్వలు లేకుండా ఉండాలని మునిసిపల్ అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరులో టిడ్కో గృహాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్ళమని, వెంటనే పరిష్కారమన్నారన్నారు.నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు డంపింగ్ యార్డ్‌లో ఉన్న ఘన వ్యర్ధాలలో 63శాతం నిర్వహణ చేయడం జరిగిందని అన్నారు. మంత్రి వెంట ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్,డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్ పెదబాబు,ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, చోడే వెంకటరత్నం, స్థానిక కార్పొరేటర్,నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర దామోదర్ మోడీ 75వ జన్మదిన వేడుకలు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర దామోదర్ మోడీ 75వ జన్మదిన సందర్భంగా బుధవారం పెనుమంట్ర మండలంలో వివిధ గ్రామాలలోని దేవాలయాల్లో మోదీ పేరుమీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని పెనుమంట్ర బిజెపి మండల అధ్యక్షులు మారుతి కృష్ణ అన్నారు. మార్టేరు సెంటర్ నందు ఎన్డీఏ కూటమి సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మోడీ సుపరిపాలన గురించి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు.మోడీ పుట్టినరోజుని పురస్కరించుకుని సేవా పక్వాడ్ అనే పేరుతో సెప్టెంబర్ 17వ తారీకు నుంచి అక్టోబర్ 2 తారీకు వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, ఆకిటి వెంకట రావు, శ్రీనివాస్ రెడ్డి, అప్పలాచార్యులు, భాను ప్రసాద్, పృధ్వీరాజ్, చంద్ర రావు, పాల కృష్ణ, రామకృష్ణ, కనక రెడ్డి, సత్యనారాయణరెడ్డి, టిడిపి నాయకులు పిఎన్బి ప్రసాద్ కే సుబ్రహ్మణ్యం జనసేన నాయకులు ఆలీ అడబాల శ్రీను నాయకులు ఇంకా ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు పోషకాహారం అందించాలి

**సిడిపిఓ ఊర్మిళ**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :**రాష్ట్రీయ పోషణ8వ మాసోత్సవం కార్యక్రమం సీతారాపురం సౌత్ సచివాలయంలో బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు ప్రాజెక్ట్ సి.డి.పి.ఓబి ఊర్మిళ మహిళలకు స్తూలకాయం నివారణ,శిశువు, చిన్న పిల్లలు ఆహారపు అలవాట్లు,పోషణ విద్య, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజనపై అవగాహనా కల్పించారు. తూర్పుతాళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఏ చిరంజీవి, మహిళలకు కలిగే ఆరోగ్య సమస్యలుపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్సి హెచ్ దుర్గ భవాని, ఏఎన్ యం లు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో మెగా రక్తదాన శిబిరం






**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవ పథకం,సైన్స్ అండ్ హ్యుమానిటీస్ ఆధ్వర్యంలో రక్తదాన్ అమృత్ మహెూత్సవ్ 2.0లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రక్తదానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. స్వర్ణాంధ్ర కాలేజ్‌లో గల జాతీయ సేవ పథకం అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. నరసాపురం గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీపక్, డ్రగ్ డీ–అడిక్షన్ సెంటర్ ప్రతినిధులుసిఆర్.జి.జేసు ప్రసాద్ బాబు తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏలూరు బ్లడ్ బ్యాంక్ వారు పాల్గొని బ్లడ్ సేకరించారు.ఈ బ్లడ్‌ని బ్లడ్ స్టోరేజ్ యూనిట్ నర్సాపురంలో భద్రపరుస్తారు.75 యూనిట్లు బ్లడ్ సేకరించారు.కళాశాల చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని గుర్తించి నరసాపురం గవర్నమెంట్ హాస్పటల్ వారు కళాశాల కోశాధికారి కే వెంకటేశ్వర స్వామిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల డైరెక్టర్లు అడ్డాల శ్రీ హరి, పి. వెంకటేశ్వర రావు(పి విఆర్ ),కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ గోపీచంద్ , ఎస్ %ḍ% హెచ్ విభాగాధిపతి డాక్టర్ వి. స్వామినాథం, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విస్సా మాణిక్యాల రావు, ఎమ్.వి.కృష్ణ మోహన్, వివిధ విభాగాధిపతులు ,టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, జాతీయ సేవ పథకం వాలంటీర్స్ తదితరులుపాల్గొన్నారు.

## అంతర్జాతీయ పర్యావరణ పురస్కారం అందుకున్న గుమ్మళ్ళ,రాయపూడి





పాలకొల్లు,మేజర్ న్యూస్: పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ స్కూల్ నందు ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పనిచేస్తున్న రాయపూడి భవాని ప్రసాద్ కు. మండల విద్యాశాఖ అధికారి గుమ్మళ్ళ వీరస్వామికి పారాచుట్ వరల్డ్ రికార్డు వారు అంతర్జాతీయ పర్యావరణ పురస్కారం 2025 ఆన్లైన్ ద్వారా పంపించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుట. మట్టి విగ్రహాలు తయారు కు విద్యార్థులను ప్రోత్సహించుట. ప్లాస్టిక్ వంటి అంశాలలో విశేష కృషి చేసినందుకు గాను ఈ అవార్డు ఆ సంస్థ చీఫ్ దాసరి స్వప్న మెయిల్ ద్వారా అందజేశారని వారు వివరించారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్రలో భాగంగా ర్యాలీ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో తాలూకాఫీస్ సెంటర్ వద్ద నుండి పోలీస్ ఐలాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు మున్సిపల్ కమిషనర్ యేసు బాబు మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది కార్యాలయపు సిబ్బంది పట్టణ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రెసిడెంట్ గుండు మోగుల పద్మప్రియ, సిబ్బంది తాడేపల్లిగూడెం జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, గుండుమోగుల సురేష్, అడ్డగర్ల సూరి, కామిశెట్టి శ్రీనివాస్, నీలపాల దినేష్, యంత్రపాటి రాజు బైనపాలెపు ముఖేష్, దంగేటి సత్యనారాయణ, యర్రంశెట్టి శ్రీను భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ,పట్టణ అధ్యక్షులు, దువ్వా శ్రీనివాస్, నరిసే సోమేశ్వరరావు, రామగాని సత్యనారాయణ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**– ఎంపీపీ మైలాబత్తుల సోనీ**



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** పేదలు, మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో పనిచేస్తున్న రాజ్ ట్రస్ట్ తమ సేవలను మరింత విస్తృత పరచాలని ఎంపీపీ మైలాబత్తుల సోనీ అన్నారు. బుధవారం మండలం లోని చిట్టవరం గ్రామంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొంది, చిట్టవరం గ్రామాలలోని 28 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వహకులు గంటా రాజ్ కుమార్, గంటా సుందర్ కుమారులు మాట్లాడుతూ ఇప్పటివరకు తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఆంధ్ర, ఒరిస్సా తెలంగాణ రాష్ట్రాలలోని రెండు వేలకు పైగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, గ్రామ ప్రముఖులు చల్లా సత్యనారాయణ, కోళ్ల శ్రీనివాస్, కాకిలేటి ఆనందకుమార్, కోపల్లి శ్రీనివాస్, రేవు ప్రభుదాస్, గ్రంధి శ్రీనివాస్, పైడికొండల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.